ANDHRA JYOTI VIJAYAWADA Regd. No. HV 137

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones 74212, 74343

ఎడిటర్ : వార్ల వెంకటేశ్వరరావు

స-పుట 17 సంచిక 8 | విజయవాడ జులై 8, 1976 గురువారం | 6 పైసలు 30 పైసలు

123429

కొత్త రకం మోసగాని అరెస్టు

కలకత్తా జులై 7 — ఇనికం టాక్స్ ఆఫీసర్‌గా నటిస్తూ వంద మంది గృహాలను సోదా చేయడం ద్వారా ఒక వ్యక్తికి జెయిల్ ప్రాప్తి కలిగిన ఉదంతం తెలియవచ్చింది. అతనితోపాటు ఒక ఆఫీసర్ కూడా అరెస్టు చేశారు. అ వ్యక్తి ఒక దొంగ ఐడెంటిటీ కార్డు కూడా దొరికింది. ఈ గాలను ఇనికమ్ టాక్స్ కమిషనర్ శ్రీ వి. కృష్ణమూర్తి వెల్లడిస్తూ, ఆ వ్యక్తి పేరు కలకత్తాలోని ఒక ఇటికి పెట్టాడు. ఆ మాని అనుమానుడు వి. ఎన్. తివారీ ఫోటో చేశారని, అధికారులు హూగ్లీ జిల్లాకు వెళ్లి తెలుసుకోగా అతను వచ్చి మోసగాడని బయటపడిందని తెలిపారు.

స్థాపితం : 1964 ఫోను నెం. 21702

నేతాజీ ట్యుటోరియల్ కాలేజి వారి

ప్రతిభావంతమైన శిక్షణకు గూర్చి మీరు విన్నారా! సరియైన నిదర్శనం మా పరీక్ష ఫలితములే. 10వ తారీకునుండి నాగార్జునసాగర్ జూనియర్ కాలేజి ప్రవేశ పరీక్షలకు శిక్షణ. "71 నుండి కోచింగ్ 74 నుండి తాడికొండ పరీక్షల విజయపరంపరలు మా ప్రత్యేకతలు. 10వ తరగతిలో చదివిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ. ఇతర తరగతులు: 1 నుండి 5. 7 10. మెట్రిక్ ఇంటర్. ఇంగ్లీషు మీడియం 1 నుండి 7. హాస్టలు వసతి. వివరములకు: విశ్వనాథ్. పి. శివయ్య బి.ఏ నేతాజీ ట్యుటోరియల్ కాలేజి. పరిటెపాడు రోడ్డు-గుంటూరు-2.

కొత్తగా పరిశ్రమలు నెలకొల్పేవారికి అన్నివిధాల సౌకర్యాలు: ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 7 — ఉత్సాహంగా పరిశ్రమలను నెలకొల్పే అవకాశాలను ఏ కొద్దిమందినో ఎంచుకొని, వారికే పరిమితం చేయరాదని, పెక్కుమందికి వాటిని అలవాటుచేయాలని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేటి ఉదయం ఇక్కడ అన్నారు. ఇది మన జాతీయ విధానమని కూడా ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, సాంకేతిక సహకార సంస్థను ప్రారంభోత్సవంచేస్తూ, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిపథిలో సహకార సంస్థ ప్రాముఖ్యతను ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. మన రాష్ట్రంలో పరిశ్రమల సత్వరం అభివృద్ధి చెందడానికి మనం చేపట్టే పథిలో సహకార సంస్థ నిర్వహించవలసిన కీలక పాత్ర కలదని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

కొత్తవారికి ప్రోత్సాహం

పారిశ్రామిక రంగంలో ప్రవేశించే కొత్తవారికి అవకాశాలను కల్పించి, అట్టి వారు అన్నివిధాల ప్రోత్సహించి సహాయం అందించవలసిరావని ముఖ్యమంత్రి ఉద్బోధించారు.

ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ పారిశ్రామికరంగంలో ప్రవేశించే కొత్తవారికి యాజమాన్య పునర్వ్యవస్థీకరణలను అమలుజేసే విధం అవసరమని కూడా ఉద్ఘాటించారు.

అత్యయిక స్థితి ప్రకటన జరిగినప్పటి నుంచి రాష్ట్రంలో జరిగిన పారిశ్రామికాభివృద్ధిని ముఖ్యమంత్రి సమీక్షిస్తూ ఎరిశ్రమలలో ఉత్పత్తి పెరిగిందని ఆయా సంస్థల యాజమాన్యం మేరకు ఉత్పత్తి పెరిగిందని కూడా పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం అంతకుముందు సభికులకు స్వాగతం చేస్తూ లఘు పరిశ్రమల రంగంలోని పారిశ్రామికులకు సహాయపడడానికి ఈ కొత్త సహకార సంస్థ యత్నించాలని అన్నారు. రాష్ట్రంలో కొత్త పరిశ్రమలకు అవకాశాలను ఇటీవల గుర్తించిన తర్వాత, 5 పరిశ్రమలను నెలకొల్పడం జరిగింది. మొత్తం 250 కోట్ల రూపాయల పెట్టుబడితో 48 పరిశ్రమలను నెలకొల్పేందుకు జరుగుతున్నదని ఆయన వెల్లడించారు.

444 కోట్ల రూపాయల పెట్టుబడితో 74 (మూడు వేల) పరిశ్రమలను నెలకొల్పాలని సంకల్పించినట్టు కూడా ఆయన చెప్పారు. జాతీ పరిశ్రమల రంగంలోను మధ్యతరహా పరిశ్రమల రంగంలోను పరిస్థితి నెలకొల్పాలని సంకల్పించారు.

కొత్త ఉత్పత్తి పద్ధతులను పారిశ్రామికులకు అభివృద్ధిపరచాట ప్రాజెక్టు రిపోర్టులను, వాటికి సంబంధించిన వివరాలను తయారుచేసి ఇవ్వడంద్వారా కూడా ఈ కొత్త సహకార సంస్థ ప్రోత్సాహక పారిశ్రామికులకు సహాయపడుతుందని శ్రీ వెంకటరత్నం తెలిపారు.

రాష్ట్రానికి చెందినవారికి ప్రోత్సాహం

శ్రీ మెకపాటి సత్యం తన ప్రసంగం కొనసాగిస్తూ, జాతీయ సంస్థలకు మధ్యతరహా పరిశ్రమలను నెలకొల్పడంలో రాష్ట్రానికి చెందిన ప్రోత్సాహక పారిశ్రామికులను ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వం విధానమని స్పష్టం చేశారు.

శ్రీ వెంకటరత్నంకు అభినందనలు

సహకార సంస్థ ప్రారంభోత్సవం పూర్తి అయిన తర్వాత, కాఫీ బోర్డు చైర్మన్‌గా నియుక్తులయిన సంస్థకు శ్రీ వెంకటరత్నంను అభినందించారు.

భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ వి. ఎస్. వెంకట్రావు ప్రసంగిస్తూ రాష్ట్రంలో పరిశ్రమలను పెంపొందించే క్రమంలో రాష్ట్రంలోని ఆర్థిక సంస్థల కృషిని ప్రశంసించారు. ఈ కొత్త సహకార సంస్థ నిర్వహించేవారికి చిన్న పారిశ్రామికులకు సహాయపడగలని ఆయన చెప్పారు.

దాదాపు కాలంగా ఎదురుచేస్తున్న పెద్దపారిశ్రా

(మిగతా 3 వ పేజీలో)



అసమర్థులను ఏరివేసుకుంటి ఏరివేయడం జరుగుతుందని రాష్ట్ర విద్యామంత్రి ప్రకటించారు. —వార్త

రాష్ట్రంలోని 3 కేంద్ర చేనేత సహకార సంఘాలను విలీనం చేస్తూ ఆర్డినెన్సు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ జులై 7 — రాష్ట్రంలోని మూడు చేనేత కేంద్ర సంఘాలను విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేసింది.

ఈ సొసైటీలు ఆంధ్ర హాండ్‌లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ సికింద్రాబాద్, హైదరాబాద్ హాండ్‌లూమ్ వీవర్స్ సెంట్రల్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ హైదరాబాద్ రాయలసీమ ఎపెక్స్ హాండ్‌లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కర్నూలు.

ఆర్డినెన్సు నిన్న జారీ అయింది.

ఈ ఆర్డినెన్సుతో "ఆంధ్రప్రదేశ్ నేత హాండ్‌లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ" మరియు రాష్ట్ర స్థాయిలో కొత్త సొసైటీ ఆవిర్భవించింది. అసాంటి రిజిస్ట్రేషన్‌కు ఆర్డినెన్సులో అధికారం కల్పించారు.

పై మూడు సొసైటీలు నేటినుంచి రద్దయ్యాయి.

ఈ మూడు కేంద్ర చేనేత సంఘాలను విలీనం చేయడమేకాక కొత్త సంస్థకు రెండేళ్ళపాటు పెట్టుబడి ఆఫీసులను ఏర్పరచడానికి కూడా ఈ ఆర్డినెన్సులో సంకల్పించారు.

జాతీయ సంస్థను శ్రీ ఎం. వి. రత్నం అనే ఐ.ఎ.ఎస్. అధికారిని స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు. ఆయన ఎన్నికలో వున్న కాలంలో మేనేజింగ్ కమిటీగా కూడా వ్యవహరిస్తారు.

అంటే మేనేజింగ్ కమిటీ పదవుల్ని రద్దుచేసి స్పెషల్ ఆఫీసరుకు అధికారం ఇస్తుంది.

స్పెషల్ ఆఫీసరు పదవీకాలం ముగిసిన తర్వాత ఎవరి రెగ్యులేషన్లు ఆలనుంచి ఒక్కొక్కరు కొత్తగా చేనేత సహకార సంఘాల ప్రతినిధులను ఎన్నుకొనడం

(మిగతా 3 వ పేజీలో)

అంతరిక్షంలో అనుసంధాన సన్నాహాలు

మాస్కో జులై 7 — సోయుజ్-21 వ్యోమనౌకలో నున్న అంతరిక్షంలో ప్రవేశించిన సోవియెట్ కాస్మోనాట్లు ఇద్దరు అంతరిక్షంలో పరిభ్రమిస్తున్న ఒక వ్యోమ ప్రయోగ కేంద్రంతో తమ వ్యోమనౌకను సంధి ఏర్పరచడానికి నేడు సన్నాహాలు ప్రారంభించారు.

ఈ అనుసంధానం మూడు వ్యోమనౌకలు పాల్గొన్న సంధాన ప్రయోగాలకు నాందిగా భావించబడుతున్నది.

ఈ వ్యోమగాములు తమ నౌకకక్ష్యను సాధ్యాతి కక్ష్యతో సరిచేశారని నేడు కాదు రేపు ఉదయం కాని ఈ రెండు నౌకలు అంతరిక్షంలోని ప్రయోగాలకు చేరువ కాగలవని భావించబడుతున్నది.

బలహీనవర్గాల గృహాలకై స్వాధీనంచేసుకున్న భూములకు పట్టణస్థలాల చట్టరీత్యాపరిహారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ జులై 7 — బలహీన వర్గాలవారి నిర్మాణానికి తీసుకున్న స్థలాలకు పట్టణ ఆస్తుల గరిష్ఠ పరిమితి చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించే ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తెలియజేశారు.

నేటి ఉదయం శ్రీ వెంగళరావు విగరంలోని మురికివాడలను సందర్శించిన సందర్భంగా ఈ విషయం చెప్పారు.

బలహీనవర్గాలవారి గృహ నిర్మాణాలకు బ్యాంకులు ఇచ్చే ఋణాల వడ్డీ రేట్లు తగ్గించాలని రిజర్వుబ్యాంకుకు అధికారులకు ప్రభుత్వం విజ్ఞప్తిచేయగలదని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

ఒక్కొక్క పరిశ్రమకు ఒక్కొక్క మురికివాడను కేటాయించి, వాటిని అభివృద్ధిచేసే కార్యక్రమం ఉన్నదనేయాలని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు అప్పటి నాగర్ టాంక్ జగజీవన్‌రామ్ నగర్ డాక్టర్ అంబేద్కర్‌నగర్, లోలా శంకర్ మస్తక్‌లలోని మురికివాడలను సందర్శించారు.

దాదాపు మూడు వేల మంది నివసించే జగజీవన్‌రామ్ మురికివాడను ముఖ్యమంత్రి సందర్శించినప్పుడు తమకు త్వరలో సౌకర్యం కల్పించాలని అక్కడి ప్రజలు విజ్ఞప్తి చేశారు.

నాలుగు లక్షల రూపాయల వ్యయంతో బోలాశంకర్ మస్తక్ అభివృద్ధి కార్యక్రమం దాదాపు పూర్తయింది.

డాక్టర్ అంబేద్కర్ నగర్‌లో నీటి వసతి సరిగాలేదని మరుగుదొడ్డి సౌకర్యం కొరవడిందని తాము పాదయాత్ర చేసిన సందర్భంగా తెలియ వచ్చిందని నగర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హనుమంతరావు ముఖ్యమంత్రికి అక్కడి తెలియజేశారు.

ఇక్కడి నిర్మించిన 54 గృహాలకు ఆయా వ్యక్తులు బ్యాంకునుంచి 2860 రూపాయల అప్పు [illegible] వారు ఒక్కొక్క ఇంటికి వెయ్యి రూపాయల మేరకు ఆర్థిక సహాయం అందజేశారు.

నగర మురికివాడల ఇక్కడి మురుగు వడ్డీ న్యాయాల గదులు, కాలిదారుల నిర్మాణం మొదలగు సౌకర్యాలు సమకూర్చుతున్నట్టు

అప్పటి మురికివాడల అభివృద్ధి కార్యక్రమాలు పదేళ్లకు రూ 2 వేల రూపాయల వ్యయంతో చేపట్టనున్నట్టు నగర మునిసిపల్ కార్పొరేషన్ బడ్జెట్ ప్రతిపాదనలో పేర్కొన్నది.

నేటి ఉదయం ఎనిమిది గంటల నుంచి పది గంటల వరకు నగర మునిసిపల్ కార్పొరేషన్ ఆవరణలో జరిగిన ముఖ్యమంత్రి మురికివాడల సందర్శన కార్యక్రమంలో మునిసిపల్ శాఖ మంత్రి శ్రీ జలా మధుసూదనరావు నగర మునిసిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి శ్రీ ఎం. రాజేంద్ర లూథర్, జిల్లా కలెక్టర్ శ్రీ వెణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

దేవాలయ భూముల కౌలు సంకొత్త పద్ధతి: ఆర్డినెన్స్‌ద్వారా అమలు జరిపే సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 7 — రాష్ట్రంలోని దేవాలయ భూముల కౌలువారులకు కొత్త పద్ధతిని ప్రవేశపెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టింది.

ఈ కొత్త పద్ధతి ప్రకారం, త్వరలో జారీ కానున్న ఆర్డినెన్స్ ద్వారా దేవాలయ భూముల ప్రస్తుత కౌలును నిర్ణయించి, జరూరుకంటే ఎక్కువ కౌలు చెల్లించే రైతులకు బహిరంగ వేలం పాటలో ఇవ్వడం జరుగుతుంది.

భూమి సంవత్సరాల పాటు కౌలుకు తీసుకొని వుంటుకొని దేవాలయ భూముల కౌలును నిర్ణయించడం జరుగుతుంది.

దేవాలయ భూములను రైతులకు కౌలుకు ఇచ్చే సందర్భంలో వారి స్వంత భూమి కౌలుకుపోంది భూమి మొత్తం మొత్తం 18 ఎకరాలకు మాగాణి లేదా 54 ఎకరాలకు మించరాదు.

పెద్ద సంఖ్యలోవున్న సన్నకారు రైతులు, భూస్థితిలేని పేదలకు సహకారంగా ఈ పథకం ప్రభుత్వం ఉద్దేశించింది.

ప్రభుత్వం నిర్ణయించిన వ్యయమైన నష్టం కౌలు రేట్లను దేవాలయ ట్రస్టుబోర్డులు అంగీకరించవలసి వుంటుంది. ఆ బోర్డులు వీటిని అంగీకరించేలా ప్రభుత్వం తన సలహాలను వినియోగిస్తుంది.

దేవాలయ భూముల నిర్వహణపై ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం విడుదలచేసి తెలియజేస్తున్నది.

వాతావరణం

హైదరాబాద్ జులై 7 — ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో ఉరుములతో కూడిన వర్షాలు రాయలసీమ ఉత్తర తెలంగాణాలలో విస్తృతంగా వర్షాలు కురిశాయి.

ఆంధ్రప్రదేశ్ అంతటా ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం వుంది అయితే, రానున్న 48 గంటలలో కోస్తా ఆంధ్రప్రదేశ్ తెలంగాణాలలో కొన్నిచోట్ల భారీవర్షాలు కురియవచ్చు.

వాతావరణ శాఖ నేడిక్కడ విడుదల చేసిన ప్రకటనప్రకారం నిలూరులో అరు సెంటిమీటర్ల వర్షం కురిసినట్టు తెలుస్తు న్నది.

దుండిగల్ వైమానికదళ పౌర ఉద్యోగులకు అలవెన్సు

—సుప్రీమ్‌కోర్టుచే తీర్పు అమలు నిలుపుదల

న్యూఢిల్లీ జులై 7 — దుండిగల్‌లోని వైమానికదళ అకాడమీకి చెందిన పౌర ఉద్యోగులకు ఇటీవలే అలవెన్సు నిలిపివేస్తూ అలవెన్సు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 1975 డిసెంబరు 31న తీర్పు ఇచ్చిన తీర్పు అమలును నిలుపుదల చేస్తూ సుప్రీమ్‌కోర్టు నిన్న ఎక్స్‌పార్టీ ఉత్తర్వులను జారీ చేసింది.

ఆ అకాడమీని 1970 మార్చి ఒకటవ తేదీన కొండాపూర్ నుంచి హైదరాబాద్ సమీపంలోని దుండిగల్‌కు మార్చారు.

అకాడమీని దుండిగల్‌కు మార్చిన తరువాత పౌర ఉద్యోగులకు ఆ అలవెన్సులు చెల్లింపుకు రక్షణ అకౌంట్స్ ఆడిట్ శాఖ కంట్రోలర్ అనుమతించి చెప్పడంతో 1970 అక్టోబరు ఒకటవ తేదీనుంచి అలవెన్సుల చెల్లింపును నిలిపివేశారు.

హైదరాబాద్ నగరానికి దుండిగల్ ఎనిమిది కిలోమీటర్ల దూరం కంటే ఎక్కువ దూరం వుందని అందువల్ల ఆ అలవెన్సులు ఇవ్వనవసరంలేదని అలవెన్సుల చెల్లింపును తక్షణమే నిలిపివేయాలని.

1970 మార్చి ఒకటి నుంచి నెలకు రు 30వ తేదీ వరకు చెల్లించిన ఆ రెండు నెలల అలవెన్సులను తిరిగి వసూలుచేయడానికి రక్షణ మంత్రిత్వ శాఖ కూడా తలపెట్టింది.

దానిపై పౌర ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేశారు ఏళ్లతరబడి ఉద్యోగులు వారివద్దనే హామీగా అని, నిధులా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ కోరారు.

ఈ సంవత్సరం రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తి లక్ష్యం 92 లక్షల టన్నులుగా నిర్ణయించారు. 1975 76 సంవత్సరంలో రాష్ట్రం 81.18 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించింది.

వ్యవసాయ ఉత్పత్తి పెంపుకు కార్యాచరణ పథకాలు

—ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర మంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ జులై 7 — తమ తమ రాష్ట్రాలలో వ్యవసాయ ఉత్పత్తిని ఎక్కువ చేయడానికి కార్యాచరణ పథకాలను రూపొందించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు మధ్యప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు ప్రభుత్వాలను కోరారు.

వ్యవసాయ ఉత్పత్తుల పెంపుదలకు తీసుకోవలసిన చర్యల గురించి శ్రీ జగజీవన్‌రామ్ ఆ రాష్ట్రాల ప్రభుత్వ నాయకులతో విడి విడిగా చర్చలు జరిపారు.

మధ్యప్రదేశ్ తరపున ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. శుక్లా ఆంధ్రప్రదేశ్ తరపున వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు తమిళనాడు తరపున గవర్నర్ సహాయకుడు శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యం తదితరులు జరిపారు.

జరిగేవన్ వర్షపాతములకు తగిన ప్రాధాన్యతనిస్తూ ఆ కార్యాచరణ పథకాలు రూపొందించాలని. అధిక రాబడినిచ్చే పంటలకు ఎంత ప్రాంతంలో ఏ యే లక్ష్యాలు నిర్ణయించాలని శ్రీరామ్ చెప్పారు.

అధిక రాబడినిచ్చే పంటలకు నీటి దిందో రైతులకు తెలియజేయడానికి హామీగా అని, నిధులా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ కోరారు.

ఈ సంవత్సరం రాష్ట్రాలలో వ్యవసాయ ఉత్పత్తి లక్ష్యం 92 లక్షల టన్నులుగా నిర్ణయించారు. 1975 76 సంవత్సరంలో రాష్ట్రం 81.18 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించింది.

అనగా 5.20 లక్షల హెక్టార్ల భూమిని సాగులోకి తీసుకురావడంద్వారా 20 అంశాల అధిక కార్యక్రమం అమలుకు తోడ్పడుతుందని కేంద్ర మంత్రికి రాష్ట్ర ముఖ్యమంత్రి తెలియజేశారు.

తమిళనాడుకు ఆ గ్రామ వెలాయుధకు ఆయుకట్టు ప్రాంతం అభివృద్ధి వ్యవహారాల సంఘాన్ని ఏర్పాటుచేయడం జరుగుతుందని సమావేశంలో తెలియజేశారు.

మధ్యప్రదేశ్‌కు ఈ సంవత్సరం వ్యవసాయ ఉత్పత్తి లక్ష్యం 128 లక్షల టన్నులుగా నిర్ణయించారు.

కౌన్సిల్‌కు మాజీ మంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు జులై 7 — రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఆనం సంజీవరెడ్డి రామలింగేశ్వరరావు ఎంపికైనట్టు విమోచనోద్యమ కర్తలకు సర్టిఫికెట్ కౌన్సిలికి 4,876 ఓట్లతో ఎన్నికైనట్టు గతరాత్రి ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసరు ప్రకటించారు.

ప్రసుతం కౌన్సిల్ పక్షనేత శ్రీ వి. వి. రంగారెడ్డి మాజీ శాసన పక్షనేత శ్రీ వి. ఉపేంద్రరెడ్డి శ్రీ సంజీవరెడ్డితో పోటీపడి ఓడిపోయారు. శ్రీ వి. వి. రంగారెడ్డి కన్న

(మిగతా 3 వ పేజీలో)

లెబనాన్‌లో తిరిగి పోరాటం ప్రజ్వలన

—260 మందికిపైగా మరణించినట్టు భోగట్టా

బీరూట్ జులై 7 — తాల్-జాతర్ శిబిరం ముట్టడి శ్రేణులమధ్య ఎప్పుడేనే 400 మీటర్ల సందుగుండా అతివాద పైకెక్కడు వాచ్యుకాని రాకెట్లు క్షిపణుల వైన్యాలు ఎప్పుడు జరీ ఎత్తున దాడిజరిగాయి

ఉత్తర లెబనాన్‌లోని చెక్కి నగరంపై పాలస్తీనియన్ దళాలు తమ దాడి ఉధృతం చేశాయి

తాల్-జాతర్ శిబిరం ముట్టడి తీవ్ర పోరాటం చెలరేగినదని ఈ పోరాటం ఉధృతి దృష్ట్యా రెడ్ క్రాస్ సంస్థ ఎవరో పౌరులను ఎవరిని కూడా అనాథ యుద్ధాలను మైదానం కూడా అనాథ్య మైనదని తెలుస్తున్నది.

టాల్ కెజార్ శిబిరంపై వలంగెస్టు దళాలు 16రోజులుగా ముట్టడి జరుపుతున్న దృష్ట్యా ప్రతికారం గైకొనవలసిందేగా అతివాదపక్షనాయకుడు కెమాల్ జె ఖాన్ ఇచ్చిన పిలుపును పురస్కరించుకొని వేలాది పాలస్తీనియన్లు సైనికులు చెక్కి నగరాన్ని చుట్టుముట్టారు

ఈ పోరాటంలో మొన్నటినుంచి నిన్నటి వరకు 260మందిమరణించారని 600మంది గాయపడ్డారని తెలుస్తున్నది.

దక్షిణ. పశ్చిమ ఆసియా దేశాల మధ్య విభేదాలు

ఆఫ్ఘనిస్తాన్ మంత్రి శ్రీ వహీద్ అబ్దుల్లా విజ్ఞప్తి

ఖాట్మాండూ (అఫ్ఘనిస్తాన్) జులై 7 — దక్షిణ, పశ్చిమ ఆసియాలోని దేశాలు తమ విభేదాలను సామరస్య పూర్వకమైన, స్నేహపూర్వక సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని అఫ్ఘనిస్తాన్ విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రి వహీద్ అబ్దుల్లా విజ్ఞప్తి కోరారు.

ప్రధాని శ్రీమతి గాంధీ మొదలు వ్యక్తిగతంగా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈవిషయం చెప్పారు ఈ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలను అఫ్ఘనిస్తాన్ కోరుకున్నదని ఆయన అన్నారు. "మనమంతా పరస్పరం దేశాలకు చెందిన వాసం ఆర్థికాభివృద్ధి పట్ల మనం ఎక్కువ ఆసక్తితో వున్నాం" అని ఆయన చెప్పారు

యూఎన్‌లో మాదిరిగా మనమీద తనవ్యక్తులో ఉద్రిక్తత పరిరక్షణ కార్యక్రమం అమలుపట్ల అబ్దుల్లా అనుమానం వ్యక్తం చేశారు ఆసియాలో పెక్కు సైద్ధాంతాలు యింకా వున్నాయన్నారు.

ప్రాంతీయ సహకారం అభివృద్ధి సంస్థను ఇండియా అఫ్ఘనిస్తాన్‌వంటి దేశాలకుకూడా విస్తరించవలసిన అవసరాన్ని ఇరానిపా ప్రతిపాదనను గురించి అడిగిన ప్రశ్నకు పత్రికా వార్తలద్వారా ఆ విషయం తమకు తెలిసిందని అటువంటి సహకారంపట్ల అఫ్ఘనిస్తాన్‌కు అభ్యంతరం లేదని అబ్దుల్ చెప్పాడు

యూఎన్ ఆర్థిక వ్యవహారాల సంఘం హడావిడిగా హిందూమహా సముద్ర దేశాల సంఘం ఏర్పాటు అవసరాలను గురించి ఇప్పుడే చెప్పడం తొందరపాటు కాగలదని అటువంటి వాటికి కొంతకాలం పడుతుందని ఆయన అన్నారు.

పక్షాలిస్తాన్ విషయంపై పాకిస్తాన్ తమ దేశానికి మధ్య విభేదాలను గురించి అడిగిన ప్రశ్నలకు కూడా ఆయన సమాధానం చెప్పారు

అలీన వార్తాసంస్థ ఏర్పాటుపై సమావేశం నేడే ప్రారంభం

—50 దేశాలుపైగా పాల్గొననున్నట్టు వెల్లడి

న్యూఢిల్లీ జులై 7 — అలీన రాజ్యాల వార్తాసంస్థ ఏర్పాటు సమస్యపై రేపటి నుంచి ఇక్కడి ప్రారంభం కానున్న అలీనదేశాల మంత్రివర్గ స్థాయి సమావేశంలో సుమారు 50 దేశాల ప్రతినిధివర్గాలు పాల్గొనగలవని తెలుస్తున్నది.

ఢిల్లీలో జరుగుతున్న ఈ సమావేశం తన లక్ష్యాన్ని సాధించగలదని అలీన దేశాలకు ప్రయోజనకారి కాగలదని పలువురు ప్రతినిధులు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అఫ్ఘనిస్తాన్, అల్జీరియా, అంగోలా అర్జంటీనా, బెహరీన్ బంగ్లాదేశ్ బూటాన్ బోట్స్వానా బర్మా బురుండి. క్యూబా సైప్రస్, డెమొక్రటిక్ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా. వియత్నాం ఎమెన్, ఈజిప్టు ఇథియోపియా, గాంబియా గయానా గినీ, గయానా. ఇండొనేషియా ఇరాక్, జోర్డాన్ కీన్యా కువైట్ లావోస్, లెబెరియా లిబియా మలేసియా మారిషస్ మొరాకో మొజాంబిక్ నేపాల్, నైజీరియా ప్రభృతి ఎన్ని దేశాలు పాల్గొంటున్నాయి

సిరియా ఆశాభావం

అలీనదేశాల వార్తాసంస్థ ఏర్పాటు సమస్యపై రిజ్లీలో జరుగనున్న సమావేశం అరబ్ దేశాలకు ఇండియాకు మధ్య సంబంధాలను ఎటిస్థం చేయాలన్న ఆశాభావాన్ని సిరియా సమాచారమంత్రి అహమద్ ఇస్కందర్ అహమద్ విన్నవించారు.

అలీనదేశాల వార్తాసంస్థ ఏర్పాటు ప్రతిపాదనను తమ దేశం పూర్తిగా సమర్థించిందని ఆయన అన్నారు

ఆఫ్ఘన్ మంత్రి అబ్దుల్ రహీం వసీన్ కూడా ఈ వార్తాసంస్థ ఏర్పాటు విషయంలో ఇండియా తీసుకున్న చొరవను ప్రశంసించారు.

ఈ వార్తాసంస్థ ఏర్పాటు విషయంలో ప్రారంభంలో కొన్ని చిక్కులు ఎదురైనా క్రమంగా అవి పరిష్కారం కాగలవని ఆయన అన్నారు.

సెకండ్ బి. ఎస్. సి పరీక్షా ఫలితాలు 4 వ పేజీలో

పోస్టు గ్రాడ్యుయేట్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ - తెనాలి

ఆంధ్ర యూనివర్శిటీ యం కాం (ప్రివియస్, ఫైనల్ పరీక్షలకు ప్రైవేటుగా హాజరగు విద్యార్థులకు "తెనాలి కాలేజి కమిటీ తెనాలి" (వి.యస్ ఆర్. కాలేజి తెనాలి, యాజమాన్యం) వారు పై ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ ఏర్పాటు చేయుచున్నారు వివరములు. వి.యస్.ఆర్ కాలేజి తెనాలిలో ఉన్న తెనాలి కాలేజి కమిటీవారి కార్యాలయములో రు 2/ లు చెల్లించి పొందవచ్చును. దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది 20 7-1976 సీట్లు పరిమితము.

సెక్రటరీ

ది తెనాలి కాలేజి కమిటీ తెనాలి.

CIL-215 TEL

థైమెట్ 10-జి



ఆమూలాగ్రంగా రక్షణ సమకూరుస్తుంది.

ఎందుకంటే, క్రిమి కీటకాదులు మీ పంటను పాడు చేసి ఉపహింపరాని నష్టం కలిగించే ముందే, మీ పంట రక్షణకు కావలసిన ముఖ్యావసరాలను థైమెట్ 10-జి సాధ్యం చేయగలదు గనుక.

థైమెట్ 10-జి అసాధారణమైన, క్రిమివిధముల పనిగలది—క్రమమైన, మితిమైన పొగతో కూడినది. అది బాలా కాలము ఎడతెరిపి లేకుండా శక్తివంతమైనది. ఇది వాతావరణ పరిస్థితులకు మార్పు చెందదు. ఒక్కసారి దీనిని వాడారంటే తెగుళ్ళ నుండి విముక్తి పొందినట్లే!

సయనమిడ్—వ్యవసాయ రసాయనరంగంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన పేరు.



థైమెట్ 10-జి వాడి చూడండి—ప్రతి వ్యవసాయదారుకు ఎదుర్కొనే తెగుళ్ళ సమస్యలకు మితవ్యయముతో అత్యుత్తమ పరిష్కారం.

CYANAMID

సయనమిడ్ ఇండియా లిమిటెడ్
వ్యవసాయ విభాగం
పో. బా. బాక్సు 9109, బొంబాయి 400 026.
రిజిస్టర్డు ట్రేడ్ మార్కు ఆఫ్ అమెరికన్ సయనమిడ్ కం., న్యూ యార్క్, యు.ఎస్.ఎ.

రాయలసీమ మరియు కోస్తా జిల్లాలకు స్టాకిస్టులు :

మెస్సర్స్ రాంమోహన్ ఎంటర్‌ప్రైజెస్

విజయవాడ | గుంటూరు | అమలాపురం | రాజమండ్రి

తెలంగాణా జిల్లాలకు స్టాకిస్టులు :

మెస్సర

1976 జులై 8 గురువారం	1976 జులై 9 శుక్రవారం
శ్రీ నలనామ సంవత్సర ఆషాఢ శు॥ ద్వాదశి: రా॥ 18-38 అనూరాధ: రా॥ 11-46 శేష వర్జ్య: ఉ॥ 6-38 వరకు	శ్రీ నలనామ సంవత్సర ఆషాఢ శు॥ త్రయోదశి: రా॥ 10-24 జ్యేష్ఠ: రా॥ 10-19 వర్జ్య: ఉ॥ 6-02 నుంచి 7-32 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమాజ్యోతిర్గమయ"

ధాన్య సేకరణ

ఆహార ధాన్యాల ఉత్పత్తికి సంబంధించి నంతవరకు కిందటి సంవత్సరం 9-5-76 —ఆంధ్రప్రదేశ్‌కు సంపూర్ణమైన సంతృప్తిని కలిగించిందని చెప్పవచ్చు. అంతకు పూర్వం అతివృష్టివల్ల, అనావృష్టివల్ల దెబ్బతిన్న పంటలు కిందటి సంవత్సరం పుష్కలంగా పండాయి.

నిజానికి, ఆహారరంగంలో కిందటి సంవత్సరం మనం పెట్టుకున్న ఉత్పత్తి లక్ష్యం 87 లక్షల టన్నుల ధాన్యాలే అయితే, అనుకున్న దానికంటె, ఆశించిన దానికంటె కిందటి సంవత్సరం ఏడు లక్షల టన్నుల ఆహారధాన్యాలు హెచ్చుగా పండాయి

కాగా, ఇందువల్ల ఈ ఏడాది ఉత్పత్తి లక్ష్యాన్ని తిరిగి మార్చుకోవలసి వచ్చింది. ఈ సంవత్సరం 92 లక్షల టన్నుల ధాన్యం పండించాలన్నదిమొదట మనలక్ష్యం అయితే, కిందటి సంవత్సరమే ఈ లక్ష్యాన్ని మించి రెండు లక్షల టన్నుల ధాన్యాన్ని అదనంగా పండించడం జరిగినప్పుడు ఈ ఏడాది కొత్త లక్ష్యాన్ని నిర్ణయించుకోవలసిందా?

అందువల్లనే, వర్తమాన సంవత్సరంలో కోటీ టన్నులు పండించాలన్నది మన లక్ష్యం.

దురదృష్టవశాత్తు, ఈ ఏడాది ఋతుపవనం ఇంతవరకు అంత అనుకూలంగా వున్నట్టు కనిపించదు. రాష్ట్రంలో చాలా చోట్ల వర్షాలు సరిగా పడలేదును. ఈ ఏడాది పంటల పరిస్థితి ఎలా వుంటుందోనన్న ఆందోళన కలగక తప్పడం లేదు.

ఏమైనప్పటికీ, ఈ ఏడాది కూడా పంటలు పుష్కలంగా పండగలదన్న ఆశాభావాన్ని ప్రభుత్వాధికారులు వ్యక్తం చేస్తున్నారు.

అయితే, ఈ సందర్భంలో ప్రభుత్వాన్ని మరొక సమస్య కూడా వేధిస్తున్నది. మొన్న కేంద్ర వ్యవసాయ మంత్రితో రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ చౌక్కారావు స్పష్టం చేసినట్టు, కేంద్రం నిర్ణయించిన ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడమైనా సులభంగా వున్నది కాని, పండిన పంటను జాగ్రత్త చేయడం ఒక సమస్యగా తయారైనది.

ఉదాహరణకు, కడచిన సంవత్సరంలో రాష్ట్రానికి పది లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరణ లక్ష్యంగా కేంద్రం నిర్ణయించింది. అయితే, లక్ష్యాన్ని మించి రెండు లక్షల 70 వేల టన్నులు — మొత్తం పన్నెండు లక్షల 70 వేల టన్నులను —రాష్ట్రం సేకరించింది. వచ్చే నెలలో ఇది పదమూడు లక్షల టన్నుల వరకు పెళ్ళవచ్చునని అంచనా.

అయినప్పుడు, ఇంత పెద్ద మొత్తంలో సేకరించిన ఆహారధాన్యాల నిల్వకు తగిన సదుపాయాలు అవసరం కాదా? పైగా, ఈ మొత్తంలో కేంద్రానికి పుద్దేశించిన ఎనిమిదిన్నర లక్షల టన్నుల ధాన్యంలో ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తరలించింది కేవలం రెండు లక్షల టన్నులు మాత్రమే. మిగిలిన ధాన్యాన్ని జాగ్రత్త చేయడానికి తగినంతగా గిడ్డంగి సౌకర్యాలు లేని పరిస్థితులలో — రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని సమస్యలను ఎదుర్కొంటున్నదో వేరే చెప్పనక్కరలేదు.

కాగా, ఆహారధాన్యాల ఉత్పత్తిని అధికం చేయడంతోపాటు, ధాన్య సేకరణ లక్ష్యాన్ని పెంచడంతోపాటు గిడ్డంగుల సదుపాయాలను పెంపొందించుకోవడం అవసరం. ఎంతో కష్టపడి, ఎంతో ఖర్చు చేసి, అధికోత్పత్తిని సాధించినా, ధాన్యం నిల్వకు అవసరమైన మేరకు సదుపాయం లేకపోతే ప్రయోజనం లేదు.

కాగా, రాష్ట్రంలో ధాన్యం అధికోత్పత్తితోపాటు గిడ్డంగుల సదుపాయాన్ని కూడా పెంచవలసిన ఆవశ్యకత కలదని కేంద్రం గుర్తించగలదని ఆశిద్దాం.

సంక్షిప్త వార్తలు

తమిళ డిటెన్యూలు

కొలంబో, జులై 7— శ్రీలంకలో 62 మంది తమిళ యువకులు డిటెన్షన్‌లో వున్నారని విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీఅత్తుక్కోరల్ జయకోడ్ పార్లమెంట్‌లో ప్రకటించాడు

కోస్టారికాలో మితవాదుల కుట్ర

సాన్‌జోస్, జులై 7— ప్రెసిడెంట్ డేనియల్ ఓడుబర్‌ను పదవీచ్యుతుని చేయాలని మితవాదులు పన్నిన కుట్రను విఫలం చేసినట్లు కోస్టారికన్ ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది

స్పానిష్ కొత్త ప్రధాని అడాల్ఫ్ సూరెజ్ హామీ

మాడ్రిడ్ జులై 7— స్పెయిన్ కొత్త ప్రధాని వెనార్ అడాల్ఫ్ సూరెజ్ నిన్న రాత్రి రేడియో ద్వారా జాతి సందేశమిస్తూ, రాజకీయ సంస్కరణలను మరింత శీఘ్రంగా ఎవేళ్లపెట్టడానికి కృషిచేయగలనని హామీ ఇచ్చాడు

పారిస్‌లో భారత వాణిజ్య మంత్రి చర్చలు

పారిస్ జులై 7— భారత వాణిజ్య మంత్రి ప్రొఫెసర్ డి॥ భట్టాచార్యాయకు, ఫ్రెంచి విదేశ వాణిజ్య మంత్రి శ్రీ రోయాండ్ బారెకు మధ్య ఇక్కడ చర్చలు ప్రారంభమైనాయి ఉభయ దేశాల మధ్య వాణిజ్య, ఆర్థిక సహకారాన్ని అభివృద్ధిపరచుకొనడానికి విశేషావకాశాలు అభివృద్ధిలోనివని భావిస్తున్నారు

సెషన్స్‌లో జి.డి.ఆర్. దౌత్య సంబంధాలు

బెర్లిన్, జులై 7— పశ్చిమ జర్మనీ తెస్మెక్రాటిక్ రిపబ్లిక్ సెషన్స్ రిపబ్లిక్ ప్రభుత్వాలు రాయబారుల స్థాయిలో దౌత్య సంబంధాలు నెలకొల్పుకొనడానికి అంగీకరించాయి

ఆగ్నేయ ఆసియా రాజ్యాలకు వియత్నాం విజ్ఞప్తి

హాంకాంగ్, జులై 7— వియత్నామ్ విదేశాంగ మంత్రి శ్రీ గాయెన్ డుయ్‌టిన్ ఆగ్నేయ ఆసియా దేశాలకు ఒక విజ్ఞప్తి చేస్తూ, తమ ప్రాంతంలో లమెరికా దైవిక ప్రాబల్యానికి స్వస్తి చెప్పాలని కోరాడు

20 సూత్రాల కార్యక్రమం అమలులో స్త్రీల బాధ్యత

ఆర్థిక, సాంఘికాభివృద్ధికి సంబంధించి వెంటనే సాధించవలసిన కొన్ని ముఖ్యమైన అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించేటట్టు చెయ్యడానికే ఈ అంశాలపై మనదృష్టి కేంద్రీకరించవలసిందిగా 20 అంశాల నూతన ఆర్థిక కార్యక్రమాన్ని ఉద్దేశించారు క్రమశిక్షణ, ఎనిపట్ల విద్యుత్తరగ్ధ నిర్వహణపట్ల దీక్షతావం, ప్రజా సేవ అన్నిరంగాలలో అధికోత్పత్తిసాధన అత్యవసరమైన సరుకుల పక్రమ సంపిణీ, సమాజంలో అత్యంత బలహీన వర్గాలకు చెందిన ప్రజల జీవన పరిస్థితులు పెరుగుదల వంటివి ఈ నూతన ఆర్థిక కార్యక్రమంలోని ప్రధాన అంశాలు ఇది పురుషులకు ఎంత ప్రధానమైనదో మహిళలకు కూడా అంత ప్రధానమైన కార్యక్రమం

వెనుకబడిన తనం ఎక్కువగా కనిపిస్తున్న పరిస్థితులలో ఈ వెనుకబడినతనం కారణంగా స్త్రీలను బలహీనవర్గం క్రింద పరిగణించడం జరిగింది. దారిద్ర్యం ఎదిం లేకుండా సంసారం కుంగదీస్తుంది. పారిశుద్ధ్యం లోపించడం అనారోగ్యం వంటివి మహిళలను ఎంతో కృంగదీస్తున్నాయి ఇది తొలగించాలంటే అనేక రంగాల సేవా సదుపాయాలు కల్పించాలి ఇందుకు సంబంధించి వివిధ పౌరకార్యాలు కల్పించడంతో పాటు ఈ లక్ష్యం సాధించలేము సమాజంలో స్త్రీలకు ఇచ్చే స్థానం సమాజంలో మహిళలు నిర్వహించగలిగిన విషయాలలో స్త్రీ పురుషులకు వున్న అపోహలు అవసరమ్మకాలు. పాతకాలపు అభిప్రాయాలు పోతేనేకాని - అవి పూర్తిగా మారితేనేగాని ఈ లక్ష్యం సాధించడానికి వీలుపడదు ప్రగతి శీలక సాంఘిక సాంస్కృతిక పరిణామాలు సాధించడం ద్వారా ఆర్థిక పరిస్థితి మెరుగుపరచవలసి వున్నది

మన దేశంలో మూఢనమ్మకాలకు అర్థం పర్థం లేని ఎమ్మకాలు అవారాలు స్త్రీలు, పురుషులు కల్పించినవే వీటికి స్త్రీ పురుషులిద్దరు బాధ్యులే. కాగా, కొన్ని సందర్భాలలో విద్యావిధికులే చాలా హేతు విరుద్ధంగా వాదిస్తారు బాగా చదువుకొన్నవారి అభిప్రాయాలు చాలా అర్థరహితంగా హేతువాదానికి విలువనివిగా కనిపిస్తే విడ్డూరంగా వుంటుంది కూడా

వంకిత మన సత్వం దృక్పథంవున్న సమాజం ఎన్నటికీ ఆర్థికాభివృద్ధి సాధించలేదు సాంఘిక, సాంస్కృతిక రంగాలలో మన ఆదర్శాలు అభిప్రాయాలు వాస్తవమైనవిగా సాధ్యమైనవిగా ప్రస్తుత కాలానికి సంబంధించినవిగా చెయ్యడానికి అలా వాటిని రూపొందించడానికి ఎవరో ఒకరు పూనుకోవాలి ఈ బాధ్యత స్త్రీ పురుషుల ఇద్దరిపైన వున్నది కాగా మహిళలే ముందుండి ఈ కృషి నిర్వహించాలి ఎందుకంటే మన పూర్వ సాంస్కృతిక సంపద సత్సంప్రదాయాలు మన సమాజంలోనూ దౌన్నత్యం విజ్ఞత తెలివితేటలు ఇవన్నీ కూడా ఒక తరం నుంచి ఇంకొక తరానికి అందచేస్తున్నది వారే ఏ కుటుంబానికైనా మహిళలే ప్రధానాధారం సాంఘిక సాంస్కృతిక విలువలు ఆర్థికాభివృద్ధికి అవి కాలు కాలుండా చేసి అవి శీఘ్రంగా అభివృద్ధి సాధించడానికి తోడ్పడేవిగా వుండేటట్టు చూడాలి

ఇంతే అంశాల నూతన ఆర్థిక కార్యక్రమం విజయవంతంగా రూపొందడానికి మహిళలు కూడా కొన్ని ప్రత్యేక బాధ్యతలు నిర్వహించవలసివుంది.

అన్నింటికంటె ముఖ్యంగా దరలు పెరగకుండా నివారించడంలో మహిళలు ప్రధాన పాత్ర వహించాలి. 1973-74 వ సంవత్సరంలో ఎన్నో పరుకులకు తీవ్ర కొరత ఏర్పడింది ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురికావడం జరిగింది ఆ కష్టాలు ఇప్పుడు కలగకపోవడం లేదు మళ్ళీ అటువంటి కష్టాలు రాకుండా వుండాలనే అందరం కోరుకుంటాము ఈ కోరిక నేరవేరాలంటే మన ప్రయత్నాలోపం జరగకూడదు భాగ్యవంతులుకాని బిడలుకాని, పట్టణవాసులుకాని, గ్రామస్థులుకాని ఏ కుటుంబంలోనైనా ఎక్కువగా మహిళలే తిండి బట్ట ఇతర సదుపాయాలు కల్పించే బాధ్యత వహిస్తున్నారు ఈ బరువుభారం అంతా వారే నిర్వహిస్తున్నారు

వివాహాది ఇతరకార్యాలలో స్త్రీలు తమముద్దులకు తాము - కట్నం ఇచ్చుటకు అవసరపరు ఆడంబరాలు మానుకొని కుటుంబ నిర్వహణ వ్యయాన్ని ఆ మేరకు తగ్గించడానికి గట్టిగా కృషి చెయ్యాలి అవసరపరు వాడకం తగ్గించవలసిన బాధ్యత కేవలం మహిళలదే

కొందరు స్త్రీలు తమ కుటుంబాలకు ఏదో ఎక్కువ ప్రయోజనం పొందాలన్న ఉద్దేశ్యంతో

శ్రీమతి పద్మా మచంద్రన్

రేషన్ కార్డులు పోయిందేదన్నప్పుడు కుటుంబ ఎక్కువ సంఖ్య వాస్తవానికంటె ఎక్కువ చేసి చెబుతారు అలా చేస్తే, ఇంకా ఎక్కువ బియ్యం, ఉత్పత్తి పనాయిని ఆశ కాని ఇది కేవలం ఆత్మవంచన ఇలాంటి పనులు స్త్రీలు ఎప్పుడూ చెయ్యకూడదు అత్యవసరం పనుల మొదలైనవి అందరికీ సమంగానే సంపిణీఅయ్యేలా చూడడంలో కూడా స్త్రీలు ఎక్కువ బాధ్యతనిర్వహించాలి

తప్పుడు తూకాలు కొలతలు ఉపయోగించే వారిని ఆహార పదార్థాలు దూనలు కల్తీ చేసే వారిని ఇతర అక్రమ ఎగుమతులు అవలంబించే వారిని ఎటి ఇవ్వడంలో కూడా వారు ముందంజ వెయ్యాలి అంతేకాదు ఎక్కడ ఏ విధమైన పొంకిళ, నైతిక వియమ విలువలకు భంగం జరిగినా మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి అన్యాయాలను అక్రమాలను ఎదుర్కోవాలి

ఇండిలో మహిళలు వాడకం తప్పుడు తగ్గించాలి గృహిణులు కోళ్ళను తగ్గించుకోవాలి అని కావాలి ఇవి కావాలి అని నోరు ఎక్కువ అయిన కొద్దీ వారి భర్తలకు వ్యయభారం ఎక్కువ అవుతుంది వాటికి తాము న్యాయంగా సంపాదించే ఎబ్బు చాలక ఇతర అక్రమపద్ధతులకు దిగుతారు చివరకు అవినీతికి పాల్పడి అల్లరి పడతారు. మహిళలు ఎలాంటి అభ్యాటాలకు పోకుండా అతిసామాన్యంగా, పొదుపుగా వుంటూ తమ తర్కతు పిలలు ఇదుగు పొదుగులవాడు అలాంటి పద్ధతులు అనుసరించేటట్టు ప్రోత్సహించాలి

ఉద్యోగాలు చేస్తున్న మహిళలు మంచి మర్యాదలకు, వెంటవెంటనే పనుల నిర్వహణకు, రామరాజ్యంలో విద్యుత్ దర్మ నిర్వహణకు పెటింది పేరు బాగా పెరిగిపోతే తవాలా రైల్వే కాలలోను బ్యాంకులలోను మహిళలు ఎక్కువగా కనిపిస్తున్నారు వీరందరు ఇతరులు కంటె ఎక్కువ కష్టపడి పనిచెయ్యాలి మన స్త్రీలు పాశ్చాత్య దేశాలలో ఈ రంగంలో పనిచేస్తున్న స్త్రీల కంటె ఏ విధంగాను తీసిపోరని ఋజువు చెయ్యాలి

మద్యపానం

అనేక రకాల నేరాలకు హత్యలకు, సంసారాలు వ్యాకులం కావడానికి వివిధ రంగాలలో వ్యక్తుల పనితీరు వాడకావడానికి పరిణామంగా ఉత్పత్తి ఉత్పాదన శక్తి తగ్గిపోవడానికి మూల కారణం త్రాగుడు ఇటువంటి మద్యపానం రోదించడానికి స్త్రీలు అన్ని విధాల కృషిచెయ్యాలి ఈ విషయంలో స్త్రీ తానుగా ఒంటరిగా ఏమి చెయ్యలేకపోవచ్చు కాని, ఈ పోరు దుష్ప్రవర్తనను మార్చుటడానికి తాను కృషిచేస్తున్న బృందం లేదా సంఘంలో సభ్యురాలుగా చేరి, ఈ రంగంలో మహిళలు ఎంతైనా కృషి చెయ్యవలసివున్నది

20 అంశాల నూతన ఆర్థిక కార్యక్రమం పథకం కావడానికి స్త్రీలు కూడా ఎక్కువగా కృషి చెయ్యాలి గ్రామాలలోని పేదలలో సగం మందికి పైగా స్త్రీలు ఈ నూతన కార్యక్రమం మూలంగా వీరికి ఎక్కువ ప్రయోజనం కలిగేటట్టు చూడాలి ఈ కార్యక్రమం వలన ఏ ఒక్క వర్గానికి కాక వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు మేలు ప్రయోజనాలు కలుగుతాయి

వ్యవసాయ కార్మికుల జీతభత్యాల విషయంలో పేద స్త్రీలకు చాలా అన్యాయం జరుగుతున్నది అందువల్ల వారికి కూడా పురుషులతో సమానంగా వేతనాలు ఇవ్వడానికి తగిన ప్రయత్నాలు జరగాలి అవసరం. ప్రత్యేకించి కృషి పరిశ్రమ ఇప్పుడు వ్యవసాయ కార్మికుల వేతనాలు చాలా రాష్ట్రాలలో పెరుగాలి

20 అంశాల నూతన ఆర్థిక కార్యక్రమం మన దేశంలో ద్రవ్యోల్బణం పెచ్చుపెరగడానికి కారణభూతమైన ఆర్థిక నేరాలను అరికట్టడానికి కూడా ఉద్దేశించింది ఇలాంటి నేరాలు చేసేవారికి తీవ్రమైన శిక్షలు వేయడం కూడా జరిగింది ప్రజలు యావత్ దేశంలో తయారైన నిబంధనలు పాటించే స్త్రీలతో సహా ప్రజలు యావత్సంఘం విదేశీ వస్తువుల పట్ల మోజు వ్యామోహం పూర్తిగా విడనాడాలి ఇది మన ఆర్థికాభివృద్ధికి అన్ని విధాల తోడ్పడుతుంది

చిత్రజ్యోతి

మెరీనా తీరంలో 'రాజా'

గత సంవత్సరం రంగుల సంగీత వైభవం "రాజా" చిత్రాన్ని ప్రేక్షకులకు కానుకగా అందించిన మాధురీ బ్రదర్స్ సంస్థ-ప్రసిద్ధం మరొక భారీ వర్ణచిత్రం "రాజా" నిర్మిస్తున్నది ఇటీవల మద్రాసులోని మెరీనా (బీచ్) తీరంలో నాయకా నాయికలు శోభన్‌బాబు జయసుధల మీద ఒక యుగళ గీతాన్ని యువదర్శకుడు కె॥ రాఘవేంద్రరావు చిత్రీకరించారు. ఈ నెల 10వ తేదీ వరకు

'రాజా' అవుట్‌డోర్‌లో పాట చిత్రీకరణ

ప్రసాద్ స్టూడియోలో జరుగుతున్న షెడ్యూల్‌లో ఎనిమిది రీళ్ళ నిడివి తయారవుతుందని నిర్మాత ఎం॥ కుమార్ చెప్పారు

శోభన్‌బాబు సత్యనారాయణ రావు గోపాలరావు, కాంతారావు జగయ్య, గిరిబాబు పాణి రంగారావు కరణ్‌బాబు జాన్తి రిపణమూర్తి కొమ్మినేని గోకిన రామారావు బలరిరావు జయసుధ రోజారమణి, జయమాలిని అంజలీదేవి టిటి రోహిణి వంటి హేమాహేమీ నటీనటులు నాయకా నాయికలు పాల్గొంటున్న ఈ చిత్రానికి సంగీతం జి॥ ఆదినారాయణరావు సత్యానంద్ మాటలు చక్రవర్తి సంగీతం వి॥ ఎం॥ ఆదినారాయణ స్వామి ఛాయాగ్రహణం. లక్ష్మీ పిరిండ్ వారి పతాకపై నిర్మిస్తున్న చిత్రం 'రాజా'

—మిక్కిలినేని జగదీష్‌బాబు

కళావేదిక

సంగీత సభలలో రసవత్తరమైన కచేరీలు

విజయవాడ హనుమంతరాయగ్రంథాలయం హాలులో గత 30 వ తేదీనుంచి జరుగుతున్న రామకృష్ణయ్య పంతులు ఆరాధనోత్సవాల సందర్భంగా సంగీతప్రియులు పెక్కు కచేరీలు విని ఆనందించే అవకాశం కలిగింది.

మొదటిరోజు 'సద్వక్త్రి' బాలమురళి కచేరీ శ్రోతలను తన్మయత్వానికి లోనవుతుని వెళ్ళింపచేయడం అతిశయోక్తికాదు ఆయన అపూర్వంగా వాడిన 'హంస నినాదిని' రాగం ఆ క్షణంలో స్వయం విశేషంగా వున్నాయి. శ్రీ రామస్వామి కమలాకర్ చక్కటి ఎక్కడ వాద్యాలు సమకూర్చారు

రెండవ రోజు కుమారి ది సుబ్రహ్మణ్యం పాడిన 'కామవర్ధని' కుమారి ఎం॥ కనకదుర్గ పాడిన పిల్లలు ప్రియు అ॥ కాలు ఆకర్షణీయంగా వున్నాయి శ్రీ దుర్గాప్రసాద్ శ్రీ లాలాజీ శ్రీ మదురూరి యంచి సహకారమిచ్చారు. శ్రీ వి॥ ఎస్॥ రామారావు వీణపరిలో శ్రీ దామోదర్ క్వారి అన్ని కృతి వాడిన తరువాత కుమారి ఎన్॥ సుమతి చర్కని తని వాయించారు నాటి చివరి కార్యక్రమమైన శ్రీ ముదుకుట్ల సదాశివశాస్త్రి హరికథ ఆర్తిగా వుంది

3 వ తేదీ శ్రీమతి ఎ॥ రాజేశ్వరి శంకరారణంలో "అఖిల లింగపురా" గానం చేయగా శ్రీమతి జి॥ వి॥ రాజకుమారి "బైరవి" రాగం విపులంగా రంజకంగా ఆలాపించి "సహో త్రిపురసుందరి" వినిపించారు. ఈ రెండు కచేరీలకు దిగ్గాప్రసాద్ యం॥ కె॥ ఆర్. ప్రసాద్ వయోలిన్ మృదంగాలపై చక్కగా సహకరించారు. శ్రీ నేరి శ్రీరామశర్మ "హి బోళ" అంశం బాగుంది శ్రీమతి కృష్ణమూర్తి శ్రీ రాధాకృష్ణ రాజుల వయోలిన్ మృదంగం సహకారం రంజకంగా వుంది. నాటి చివరి కార్యక్రమం అప్పనపల్లి వారి వయోలిన్ "తవి" వాద్యం శ్రీమతి సుబ్బలక్ష్మీరావు సహకార వాద్యం. శ్రీ రామస్వామి శంకరాలయం అతి సొగసుగా గంభీరంగా వాయించి "స్వరాగ సుధారస"కీర్తన వాయించారు. శ్రీ కిడులాకరిరావు మృదంగ "తని" ఒక "హైలె".

3 వ తేదీ సాయంత్రం కుమారి చదలవాడ రాంబాజేశ్వరి కుమారి కుసుమకుమారిలు చక్కని "కామవర్ధని" వినిపించడంతో కచేరీలు ప్రారంభమైనాయి శ్రీ హనుమచ్ఛాస్త్రి శ్రీ చదలవాడ సత్యనారాయణల సహకారం బాగుంది శ్రీమతి ఇందిరా కామేశ్వరావు సంప్రదాయ పద్ధతిగా "రా బోటి"గానం చేశారు శ్రీమతి సుబ్బలక్ష్మీరావు శ్రీ నారాయణబాబు వయోలిన్ మృదంగాలు వాయించారు శ్రీ ఎ॥ వి॥ యస్॥ కృష్ణారావు గానం చేసిన "కల్యాణి" శ్రీ యం॥ వి॥ సుబ్రహ్మణ్యమూర్తి గానం చేసిన తోడి అంశాలు రక్తి కట్టాయి శ్రీ శ్రీరామశర్మ శ్రీ కృష్ణమాచార్యులు శ్రీ సీతారామ్ శ్రీ రాధాకృష్ణరాజు. శ్రీ గోపాలం ఈ కచేరీలకు చక్కని వాయిద్యాలతో సరసవత్తరంగా సహకరించారు

చివరి రోజు ఉదయ బృందగానం తిరువారి శ్రీమాన్ కృష్ణమాచార్యుల "త్యాగరాజ యోగ వైభవం" కితి కాలక్షేపం అత్యంత రసవత్తరంగా వుంది శ్రోతలను తన్మయులను చేసింది

ఆ రోజు సాయంత్రం కచేరీ కుమారి జి॥ జానకి గారి తంబూరా వారంభం "అహోళ" రాగంలో అంశం ఈమె చక్కగా గానం చేశారు శ్రీమతి రామకుమారి జగన్నాథాచార్యులు సహకరించారు శ్రీమతి అరుంధతి సర్కార్ పాడిన బహుప్రియలోని "తక్కువి రాజ మార్గం" కృతి బాగా ఆకర్షించింది శ్రీమతి రామకుమారి గారు బహుప్రియ చక్కగా వాయించారు

శ్రీమతి ఎం॥ జలజాక్షి రీతిగౌళ రాగం మనోహరంగా పాడి శ్రీ నీలోత్పల అన్ని కృతిగానం చేశారు శ్రీ సత్యనారాయణ లక్ష్మీనారాయణరాజు వయోలిన్ మృదంగాలు చక్కగా వాయించారు ఈ అయిదు రోజుల ఉత్సవాలలో పాల్గొని శ్రీ నూతల చినసత్యనారాయణ గాత్ర కచేరీ అయిన అత్యంత మనోహరమైన శంకరాభరణం వినిపించారు ఎందుకు పెద్దగా కృతి ప్రతిభావంతమైన స్వర సల్పనతో పూర్తి చేసి తిరువారి శ్రీ బల్లా వేంకటేశ్వరరావు (మృదంగం) శ్రీ అన్నవరపు గోపాలం (కంజిరా) వాయించిన తని రంజకంగా వుంది

—"మోహన"

సంగీత మహాకవులు

తమిళ

అదీ-ఇదీ

50 లక్షల గుప్తధనం పట్టివేత

మద్రాసు జులై 7— ఆదాయం పన్ను శాఖ రహస్య విభాగం అధికారులు ఇటీవల ఒక ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ కంపెనీకి చెందిన ముఖ్యమైన ప్రాంతాలను సోదాచేశారు ఈ కంపెనీ తమిళనాడులోని పెక్కు ప్రదేశాలలో బస్సు వ్యాపారం జరుపుతున్నది రామనాథపురం జిల్లాలో వున్న ఈ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ గృహాన్ని కూడా తనిఖీ చేశారు.

వారాలలోకి రాని దాదాపు 50 లక్షల రూపాయల ఆస్తిని పట్టుకున్నారు

ఈ ఆస్తులు బంగారం నగల రూపంలో వున్నాయి వాటి విలువ దాదాపు 21 లక్షల రూపాయలు వుండగలదని అంచనా వేశారు ఈ నగలలో 18 కిలోల బంగారు ఆభరణాలు 122 కిస్సు విడి వజ్రాలు 65 కిలోల వెండికడ్డీలు 290 కిలోల పెండి వస్తువులు వున్నాయి.

మిగిలిన అక్రమ ఆస్తులలో 3 2 లక్షల రూపాయలమేర పగడు అరు లక్షల విలువైన ప్రోనోట్లు ఎన్నెండు లక్షల విక్రేడ్ డిపాజిట్ రసీదులు వున్నాయి. ఈ రసీదులు ఉద్యోగుల పేరిట బినామీలుగావున్నాయి. బినామీ పేర్లతో కొనుగోలుచేసిన భూములకు చెల్లించిన ఆరు లక్షల రూపాయలు రసీదులు కూడా దొరికాయి.

విదేశాలలో అనుమతి లేకుండా బ్యాంకు అకౌంట్లు

న్యూఢిల్లీ జులై 7— భారతీయ పౌరులుగా ఇండియాలో వుండూ రిజర్వ్ బ్యాంకు అనుమతి లేకుండా విదేశాలలో 70 బ్యాంకు అకౌంట్లు నిర్వహించిన విషయాన్ని గుప్తాదాయ పరిశోధన అధికారులు ఈ సంవత్సరం మొదటి ఐదు మాసాలలో జరిపిన పరిశీలనలలో వెల్లడైంది.

పట్టుపడినదొంగ బ్యాంకు అకౌంట్లలో నిల్వవున్న మొత్తంసొమ్ము ఇండియన్ కరెన్సీలో 73 16 లక్షల రూపాయల వరకు వుంది అక్రమంగా ఇట్టి బ్యాంకు అకౌంటులు నిర్వహించినవారిలో వర్తకులు, డాక్టర్లు అడ్వకేట్లు వున్నారు.

బెంగాలీ ఫిల్ములకు హిందీ చిత్రాల పోటీ

కలకత్తా జులై 7— బెంగాలీ సినిమా పరిశ్రమ చాలా ప్రఖ్యాతి పొందింది. దానికి ఎన్నో జాతీయ అంతర్జాతీయ బహుమతులు లభించాయి కాని, హిందీ సినిమాలనుంచి గట్టిపోటీ రావడం వల్ల అది ఇప్పుడు దెబ్బతిని వున్నది

ఇక్కడి మొత్తం పనిమాడు సుడియోలలో మూడు మాత్రమే ప్రస్తుతం పనిచేస్తున్నాయి సమాచార పరిశోధనలో వెల్లడైంది హిందీ సినిమాల నుంచి పోటీని తట్టుకొనడానికి బంగాలీ సినిమా నిర్మాతలు హింస, కెత రెట్ వెస్ట్రన్‌టి సినిమాలను ఇతివృత్తాలుగా ఎన్నుకొంటున్నారు అయినప్పటికీ వారి ఇందువల్ల ఆశించిన ప్రయోజనమేమీ చేకూరడం లేదు హిందీ సినిమా అభిమానులు ఇవి చప్పగా కనిపించగా బెంగాలీ ప్రేక్షకులు వాటిని ఆదరించలేకపోయారు

ఎవరెస్ట్ విజేతలైన చైనీస్ శాస్త్రజ్ఞుల విజయాలు

హాంకాంగ్ జులై 7— క్రిందటి సంవత్సరం ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన చైనీస్ శాస్త్రజ్ఞులు కొలరూపు కొత్త రకం జుట్టు విశేషాలను కనుగొన్నారు కొన్ని వేల కోట్ల సంవత్సరాల క్రితం దక్షిణ ఆసియా దక్షిణ అర్ధగోళం ఒకే భూఖండంలోనే వుండేవన్న సిద్ధాంతంపైకూడా వారు పరిశోధనలు జరిపారు.

శాంతి సాధన కృషి : మహిళలకు ఇందిర ఉద్బోధ

కాబూల్, జులై 7-ప్రపంచ శాంతి సాధన కృషిలో మహిళలు విశేష శ్రద్ధాసక్తులు వహించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి విజ్ఞప్తి చేశారు శాంతి కృషిలో స్త్రీలు నిర్వహించగల పాత్ర ఎంతో వున్నదని "మిర్మన" అనే పత్రికకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆమె ఉద్ఘాటించారు.

మద్రాసులో సారాదాడులు: నలుగురి అరెస్టు

మద్రాసు జులై 7— ఒకే వ్యాపారిలో 426 లీటర్ల నిషేధిత రంగు కలిపిన ఆల్కహాల్‌ను అక్రమంగా తీసుకొని వెళ్తున్నారన్న ఆరోపణపై నలుగురిని పట్టుకున్నారు పోలీసులు ఎగుమతి మద్రాసులోని అన్నానగర్‌వద్ద అరెస్టు చేశారు.

పోలీసులు ఒక ప్రయివేటు స్పిరిట్ సెల్లరుకు చెందిన ఒక కారును అడ్డగించి దాంలోవున్న 1,35 లీటర్ల ఆల్కహాల్‌ను కనుక్కొన్నారు పోలీసులు ఎక్కడ పట్టుకొని స్పిరిట్ సెల్లర్ గిడ్డంగి నుంచి మరో 1600 లీటర్ల స్వాధీనం చేసుకున్నారు ఆ సెల్లర్ ఎరారైవెట్టు తెలుస్తున్నది

కొన్ని అవకతవకలు కారణంగా స్పిరిట్ సెల్లర్ లైసెన్సును రద్దుచేసినట్లు పోలీసు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు

బస్సు, ట్రక్కు ఢీకొని ఏడుగురు మృతి

జల్పాయిగురి జులై 7— కర్నిని పోలీస్ స్టేషన్ పరిధిలోని నియత్ దూరా తేయాకు తోటల సమీపంలో మొన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో అయిదుగురు స్త్రీలతో సహా ఏడుగురు అక్కడి కక్కడే మరణించారు మరి 25 మంది గాయపడ్డారు

హ్యాసింజరు బస్ ఒకటి ఎడుపుగా వస్తున్న ట్రక్కుతో ఢీకొనడంవల్ల ఈ ప్రమాదం జరిగింది గాయపడిన వారిని అలిపురేర్ ఆస్పత్రిలో చేర్చారు

బ్రిటన్‌లోని ఆసియన్ నాయకుల ఆందోళన

లండన్, జులై 7— బ్రిటన్‌లోని ఆసియా వర్గాల నాయకులు మితవాదవర్గం పైన నేషనల్ ఫ్రంట్ బ్రిటన్‌కు బలపడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు

జనవాక్కం

ప్రభుత్వ పాఠ్యగ్రంథాల కొంత

ప్రభుత్వం వారి అధ్యయన ప్రణాళికలు రిస్తున్నాయి ఎన్నో పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు సరిగా అందడంలేదు

పాఠశాలలు ప్రారంభమై ఎక్కువ రోజులు గడిచిపోయినా మూడు అయిదవ తరగతులు గణితాలు ఎనిమిది తొమ్మిదవ తరగతులు ఇంగ్లీషు పుస్తకాలు నలుగు పదవ తరగతులు రాజకీయ శాస్త్రాలు విద్యార్థులకు ఇంతవరకు అందుబాటులోకి రాలేదు

అంతేకాదు పుస్తకాల రవాణాను కూడా అంతులేకుండా పెంచేయడం ముద్రణాలయం అధికారులకు సరిపాలైపోయినది

విద్యాశాఖ మంత్రి శ్రీ ముదిలి వెంకట కృష్ణారావు విద్యాశాఖకు ఈ లోటు పాట్లను గుర్తించి తగు చర

కాశ్మీర్‌లో నూతన పరిశ్రమల ఏర్పాటుకు సమగ్ర ప్రణాళిక

ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా ప్రకటన

శ్రీనగర్ జులై 6 — రాష్ట్రంలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు పథకంవేసిన కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా నేడు ఒక సమగ్ర ప్రణాళికను ప్రకటించారు. ఈ పరిశ్రమలలో కొన్ని దేశంలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థల సహకారంతో ఏర్పాటుచేసేవి వున్నాయి

కొత్తగా ఏర్పాటుచేసే పరిశ్రమలలో ఎక్కువ ఎగుమతి ప్రాధాన్యంగల వస్తువులు ఉత్పత్తి చేసేవని షేక్ అబ్దుల్లా చెప్పారు

40 కోట్ల రూపాయల పెట్టుబడితో ఏర్పాటు కానున్నాయి.

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి దోహదంచేసే పరిశ్రమలకు ప్రభుత్వం పెక్కు ప్రోత్సాహాలను కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు.

ఇరాన్ షాతో భుట్టో చర్చలు

న్యూఢిల్లీ జులై 7— మూడు రోజుల పాటు అధికార పర్యటనకై ఇక్కడకు వచ్చిన పాక్ ప్రధాని భుట్టో ఇరాన్ షాతో నిన్న ఉభయ దేశాలకు ఆసక్తిగల అంశాలపై చర్చలు జరిపినట్టు పాకిస్తాన్ రేడియో నిన్న ప్రకటించింది

భుట్టో వెంట పాకిస్తాన్ రక్షణ, విదేశాంగ వ్యవహారాల మంత్రి అజీజ్ అహమద్, విదేశాంగశాఖ కార్యదర్శి ఆగాహా షాహి వచ్చారు

ఇరాన్ వెళుతుండగా తన విమానం ఆప్ఘనిస్తాన్ మీదుగా వెడుతున్నప్పుడు భుట్టో ఆప్ఘన్ ప్రధానికి తన శుభాకాంక్షలను తెలిపారని ఆఫ్ఘన్ ప్రధాని కూడా ప్రతిగా శుభాకాంక్షలను అందచేశారని ఈ రేడియో పేర్కొన్నది.

ఢాకాకు పాకిస్తాన్ వాణిజ్య బృందం రాక

ఢాకా, జులై 7— పాకిస్తాన్ వాణిజ్య ప్రతినిధివర్గం బంగ్లాదేశ్‌లో ఎనిమిదిరోజుల పర్యటనవిమిత్తం నిన్న ఇక్కడికి చేరింది

"ఎన్నికలకంటె ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రధానం": శ్రీమతి గాంధి వివరణ

న్యూఢిల్లీ, జులై 7— ఎన్నికలన్నవి ప్రధానమైనవే అయితా ప్రజాస్వామ్యం అంటే ఎన్నికలు మాత్రమే కాదని. పార్టీ పాలన పరిణామాలను అవగాహన చేసుకుంటూ ప్రజలు అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వాములై తమ భవిష్యతును తామే నిర్ణయించుకొనగలిగేట్టు చేసేదే ప్రజాస్వామ్యమని ప్రధాని శ్రీమతి గాంధి స్పష్టం చేశారు.

ఎన్. హెచ్. కె. అనే ఆకాశవాణి చెలిపిన సందేశాలకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఈ విషయం స్పష్టంచేశారు. ఈ ఇంటర్వ్యూ హైదరాబాద్ ఈ నెల నిన్నటివరకు ప్రసారం చేసింది.

ఇండియాకు విశిష్టమైన స్వీయవ్యక్తిత్వం వున్నదని ఈ వ్యక్తిత్వాన్ని జాగ్రత్తగా కాపాడుకొనవలసి భారత ప్రజలు కృతనిశ్చయులై వున్నారని శ్రీమతి ఇందిరా గాంధి స్వయం చెశారు

ఈ సంస్థ విలేకరి అడిగిన మరొక ప్రశ్నకు శ్రీమతి గాంధి జవాబిస్తూ కొంచెం ముందో, వెనుకనాటో ఎన్నికలు రావలసివస్తేనని. అయితే అత్యవసర పరిస్థితికి. ఎన్నికలకు ప్రత్యక్ష సంబంధం లేదని వివరించారు అత్యవసర పరిస్థితి 1971 నుంచి అమలులో వున్నదని. అయితా 1972 లో ఎన్నికలు జరిగాయని ఆమె అన్నారు

అత్యవసర పరిస్థితిని పూర్వ ప్రజల దానవరీతి స్వీయ ప్రయోజన ప్రధానంగా వుండేదని. పారిశ్రామిక కార్మికులు తమ ప్రయోజనాలను గురించి ఆలోచించేవారని ఆదివరంగా రైతులు వారి ప్రయోజనాలను గురించి ఆలోచించేవారని. ప్రతి ఒక్కరూ దేశ సమస్యల ప్రయోజనాలను గురించి ఆలోచించే దార్శనికులుగా మారి అభివృద్ధి చెందాలని ఆమె వివరించారు మొత్తం దేశాన్ని అభివృద్ధి చెయ్యడం అత్యంగా వనరులను వినియోగానికి తీసి కృషి సాగుతున్నదని. దేశం అభివృద్ధిని పొందితే అందరి పరిస్థితి దానంతటదే మెరుగుపడుతుందని ప్రధాని అన్నారు.

ముఖ్యమంత్రి హామీ

(1వ పేజీ తరువాయి)

మిక సంస్థలకు సహాయపడే సలహాసంస్థలు పెక్కు కలవని ఆయన అన్నారు.

ఈ కొత్త సలహాసంస్థ సమస్యను ఆయన అభివర్ణిస్తూ. (సర్వీస్ అర్గనైజేషన్) పౌరకార్యాలయం జేసే సంస్థ కాబట్టి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వాణిజ్యక సలహా సంస్థ పరిశ్రమలను ఉత్సాహపరచి ముందుకూపుతో వ్యవహరించే పైపరిని అలవరచుకోవాలని అన్నారు. దాని యాజమాన్య వర్గం ఏదో ఒక చోట కూర్చొని. పారిశ్రామికులు తమ వద్దకు వచ్చేవరకూ వేచివుండరాదని. వారే ఉయదకు వెళ్ళి పౌరకార్యాలను కల్పించే మార్గాలను అన్వేషించాలి. అట్టి మార్గాలను కూడాలించడం అవసరమని కూడా శ్రీ వెంకట్రావు అన్నారు.

రాష్ట్ర పారిశ్రామిక వాణిజ్యక సలహా సంస్థ అయిదు లక్షల రూపాయల ప్రారంభిక పెట్టుబడితో ఏర్పాటు చెస్తారు.

శ్రీ రఘురాజు ప్రసంగం

జాతీయ పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రఘురాజు ఈ సందర్భంగా మాటాడుతూ వారి పారిశ్రామిక అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ పారిస్తున్న సత్వరి విజయాల పట్ల హర్షం వెలిబుచ్చారు.

రాష్ట్రంలో పెక్కు ప్రాజెక్టులకు తమ బ్యాంకు 64.80 కోట్ల రూపాయల మేరకు సహాయంచేసినట్లు ఆయన తెలియజేశారు.

ఆ బ్యాంకు ఏర్పాటు జరిగినప్పటి నుంచి 1970 మార్చి నెల వరకు వివిధ ఆర్థిక సహాయం ఎత్తకాల క్రింద మంజూరుచేసిన మొత్తం 1 637 కోట్ల రూపాయల వరకు వుందని అందులో 1.133 కోట రూపాయలు దేశంలోనే వంపిణీచేసినట్లు ఆయన చెప్పారు.

1974 లో ప్రచురించిన ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల స్థాపనావకాశాల నివేదికలో రాష్ట్రంలో 177 యూనిట్లు స్థాపించవచ్చునని పూర్వంతదం జరిగిందని. అందులో కొన్ని ప్రాజెక్టులు యిప్పటికే ఏర్పాటు చేయడం జరిగిందని కొన్ని తమ బ్యాంకు. ఇతర సంస్థల ఆర్థిక సహాయంతో నిర్మాణంలో వున్నాయని ఆయన చెప్పారు

అఖిల భారత స్థాయిలోను రాష్ట్ర స్థాయిలోను ఆర్థిక సహాయ అభివృద్ధి సంస్థల మధ్య సమన్వయం మెరుగుపరచే ఉద్దేశంతో అంతర్ సంస్థల బృందాల ఏర్పాటుకు తమ బ్యాంకు చొరవ తీసుకొన్నదని ఆయన వెల్లడించారు

సమన్వయ గ్రూపు ఏర్పాటుచేయడంలో లక్ష్యం అందుకు సంబంధించిన రాష్ట్రస్థాయి ఏకసిస్టం మధ్య కమ్యూనికేషన్ మార్గాలను మెరుగుపరచడం పరిస్థితి సమాచారం మార్చుకోవడానికి ఉపయోగపడే విధంగా కల్పించడమని ఆయన చెప్పారు

రాష్ట్రంలోని సమస్యలను గూర్చి బాగా అవగాహన చేసుకోవడం ఆయన ప్రశంసించారు

వెనుకబడిన ప్రాంతాలలో పారిశ్రామిక అభివృద్ధి విషయం ప్రస్తావిస్తూ ఆర్థిక దక్కడం కొద్ది జరిగే ప్రాతిపదిక ప్రాంతం చేయడం పెరుగుదల రావడానికి హామీకాని ప్రాథమిక పారిశ్రామిక వేత్తలపైన, ప్రాథమిక సౌకర్యాల లక్ష్యంపై ఏ ప్రాంతం అభివృద్ధి అయినా బాలాపరక ఆధారపడి వుంటుందని ఆయన చెప్పారు

పౌరసరాలు వారిశ్రామికవేత్తలకు అవసరమైన వాతావరణం అజమాయిషీని సలహా ఎంపం కల్పించాల్సి వుందని కడపప్రదేశంగా వారు ప్రాజెక్టుల ఏర్పాటుకు పర్యవేక్షణను సహకారం చేయాలని ఆయన అన్నారు

శ్రీ టి.సి.రెడ్డి ప్రసంగం

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ టి.సి.రెడ్డి ఆ సమావేశంలో ముఖ్యఅతిథిగా వాగ్రంథంలో రాష్ట్రంలో మధ్యతరహా భారీ పరిశ్రమల రంగంలో సుమారు 40 యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని వచ్చేమూడు సంవత్సరాలలో 400 కోట్ల రూపాయల పెట్టుబడితో మరికొన్ని స్థాపించ వచ్చునని తెలియజేశారు

గత నాలుగు సంవత్సరాలలో రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన ఏర్పాటు వారిశ్రామిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పక్షాన నిధులను కేటాయించడం కూడా శ్రీ టి.సి.రెడ్డి తెలియ చేశారు.

తమ చెన్నపట్టణంలో దాదాపు 80 శాతాన్ని రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలలో వారిశ్రామిక అభివృద్ధి సంస్థ చెప్పుకుంటే పెట్టిందని ఆయన చెప్పారు

ఇక్కడి జాతీయ హోటల్ లో ఏర్పాటు చేసిన ఈ ప్రాంతోత్సవానికి ఎలుపుడు పారిశ్రామికవేత్తలు బ్యాంకర్లు హాజరయ్యారు

"ఏ విధంగా పురోగమించాలో నిర్ణయించుకునేది భారతీయులే"

కాబూల్‌లో శ్రీమతి గాంధి ఉద్ఘాటన

కాబూల్, జులై 6— దేశం ఏవిధంగా పురోగమించాలనేది నిర్ణయించవలసింది, ఏవిధంగా దేశాన్ని పరిపాలించవలసింది నిర్ణయించవలసింది భారత ప్రజలేనని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నే దిక్కుంది ఉద్ఘాటించారు.

"మా వ్యవహారాలు ఏ విధంగా నిర్వహించుకోవలసినది నిర్ణయించే హక్కు లేదా చెప్పే హక్కు ఎంత పెద్ద వారయినా బయటి వారికి లేదు" అని ఆమె ఉద్ఘాటించారు.

భారత దౌత్య కార్యాలయంలో జరిగిన విందులో భారతీయులను ఉద్దేశించి శ్రీమతి గాంధి ప్రసంగించారు.

కొన్ని వత్తిమ దేశాలు పత్రికలలో భారత వ్యతిరేక ప్రచారాన్ని ఆమె ప్రస్తావిస్తూ పైవ్యాఖ్య చేశారు

"అభివృద్ధి విషయాలలో ఇండియా పెక్కు విదేశాలనుంచి సహాయం స్వీకరించింది అయితే కష్టకాలంలో ఇప్పుడు భారతదేశాన్ని విమర్శిస్తున్నవారు మాట వ్యతిరేకులైన వారి పక్షాన నిలిచారు వారు నియంత్రణ ప్రయత్నాలకు సహాయం చేశారు" అని శ్రీమతి గాంధి విమర్శించారు వారే ఇప్పుడు ఇండియాలో ప్రజాస్వామ్యం లేదని ఆరోపణలు ప్రయత్నిస్తున్నారని అన్నారు.

దేశంలో అత్యవసర స్థితి విధింపుకు కారణాలను శ్రీమతి గాంధి వివరించారు. అత్యవసర స్థితివల్ల క్రమశిక్షణ అలవడిందన్నారు.

విదేశాలలోవున్న భారతీయులు తమ ప్రవర్తనద్వారా భారతదేశం గురించి సత్యమంగా చిత్రించాలని ఆమె కోరారు.

25 లక్షల విలువైన వజ్రాల పట్టివేత

బొంబాయి జులై 6— నగరంలో ప్రముఖ వజ్రాల వర్తకుడు, అతని బంధువుల నివాసాలపై ఆదాయం పన్ను శాఖ అధికారులు గత రాత్రి దాడిజరిపి. అక్రమంగా దాచిపుంచిన 25 లక్షల రూపాయల విలువైన వజ్రాలను పట్టుకున్నారు.

ఇవిగాక 1 68 లక్షల నగదు పెక్కు అభ్యంతరకరమైన పత్రాలను కూడా స్వాధీనంచేసుకున్నట్టు ఇంటలిజెన్స్ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి. ఆర్. వైద్య తెలియజేశారు.

ఒకేసారి జరిగిన ఈ దాడులు అకస్మాత్తుగా జరిగినట్టు ఆయన చెప్పారు.

అధికారులు ముందే వ్యాపారం ప్రధానంగా జరిగే ఆవరణపై దాడిజరిపి వీలు వేసినట్టు శ్రీ వైద్య వెల్లడించారు. అవర్తకుని. అతని బంధువైన వైద్యుని పోలా చెయగా ప్రోత్సాహకరమైన పలితాలు వెల్లడైనయని శ్రీ వైద్య అన్నారు.

వర్తకుని రెండు నివాసాలలో ఒకటి సంపన్నుల నివసించే ప్రాంతంలో వుందని. అక్కడి జరిపిన సోదాలో 20 లక్షల విలువైన వజ్రాలు, లెక్కలలో చూపని 1.68 లక్షల నగదు పట్టుకున్నామని ఆయన తెలియజేశారు.

వర్తకునికి చెందిన మూడు లాకర్లను అధికారులు సీలుచేసి. మరి ఐదు లాకర్లను స్వాధీనపరచుకున్నారు

హిందీ ప్రాథమిక పరీక్షలో కృతార్థులకు ప్రమాణ పత్రాలు

హైదరాబాద్ జులై 6— కడచిన సెప్టెంబరులో దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆధ్వర్యాన జరిగిన ప్రాథమిక పరీక్షలలో ఉత్తీర్ణులయినవారికి ప్రమాణపత్ర వితరణోత్సవం శ్రీమతి శారదా హెచ్. రావు అధ్యక్షతన ఈ నెల ఎనిమిదవ తేదీన జరుగనుంది

శ్రీమతి మండలి ప్రధానతేదీన కృష్ణారావు నిలయపత్రాలతోవాటుగా బహుమతులనుకూడా ఎంపికి చెస్తారు

కేంద్రప్రభుత్వ విద్యాశాఖ అండర్ శ్రీ మూడా సిలోజోసుత్రి దర్శకత్వం ప్రకటించారు.

గ్లాస్గో స్క్వేర్‌లో యువతి స్ట్రీకింగ్

గ్లాస్గో జులై 6— గ్లాస్గో స్క్వేర్‌లో గత శనివారంనాడు ఒక స్త్రీ యువతి దిగంబరంగా పరుగెత్తి 50 పెన్నీల వంటి గెలుచుకుంది. కాని. న్యాయస్థానంలో జడ్జి మెప్పును పొందలేకపోయింది పాలిసి బెర్గ్రేస్ స్ట్రీకింగ్ అంత బాగా లేదని ఆ జడ్జి వ్యాఖ్యానించారు

ఆమె ఎందెం గెలుచుకున్నప్పటికీ న్యాయస్థానంలో హాజరుకావడానికి రెండు రాత్రుళ్ళు జైలులో గడపవలసి కంటే ఎంతో [illegible] ఆశ్చర్యం ప్రకటించారు

పాక్ ప్రధాని భుట్టో ఇరాన్ పర్యటన

న్యూఢిల్లీ జులై 6— ఇరాన్‌లో మూడు రోజుల పాటు అధికార పర్యటనకై పాక్ ప్రధాని భుట్టో నేడు టెహరాన్‌కు వెళ్ళారు

ఆయన వెంటనే పాక్ విదేశాంగ మంత్రి, కార్యదర్శి తదితర అధికారులు వున్నారు

మిజోరంలో సైనిక చర్యల నిలిపివేత

న్యూఢిల్లీ జులై 6— అజ్ఞాత ఉద్యమానికి చెందిన మిజోలు తమ ఆయుధ గామ్రులను అధికారులకు అప్పగించడానికి వీలుకల్పించేందుకై మిజోరంలో భద్రతా దళాల చర్యలను నిలిపివేయాలని కేంద్ర ప్రభుత్వం నేడు నిర్ణయం గైకొన్నది

ఇండియాకు 15 కోటు అబూదాబి ఋణం

అబూదాబి జులై 6— పర్షియన్ పోర్టు 103 మెగావాట్ల విద్యుదుత్పాదక కేంద్రం నిర్మాణానికై అబూదాబి నుంచి ఇండియాకు 15 కోట్ల 10 లక్షల రూపాయల ఋణం లభిస్తుంది

3 5 శాతం వడితో ఈ ఋణాన్ని 20 సంవత్సరాలలో తిరిగి చెల్లించాలి

వెస్టిండీస్ గెలుపు

షెఫర్డ్ ఫీల్డ్ జులై 6— వెస్టిండీస్ షెఫర్డ్ జట్లమధ్య ఇక్కడ జరిగిన మూడు రోజుల క్రికెట్ పోటీలో నేడు ఆట ఆఖరు రోజున వెస్టిండీస్ ఎది వికెట్లతో ఘన విజయాన్ని సాధించింది

వెస్టిండీస్ : 497. 23

రాష్ట్రంలో మరాట్వాడా జాతీయ సంస్థ అమ్మకాలు

పెద్ద ఎత్తున విస్తరణకు ఏర్పాట్లు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ జులై 6— రాష్ట్రంలో ఇప్పటికే 46 శాతం ఉత్పత్తులను మార్కెట్ చేస్తున్న మరాట్వాడా పౌర సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో జరిపేందుకు మార్కెటింగ్ రావడానికి సన్నద్ధమౌతున్నది

సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అశోక్ కైసే ఎత్రికల వారితో మాటాడుతూ రోజుకు 1 25 లక్షల మీటర్ల వస్త్రాలు తయారవుతున్నాయని ఇది ఆ సంస్థ తయారీ శక్తి 80 శాతమని రాగలమూడు నెలలలో నూరు శాతం ఉత్పత్తవుతుందని వెల్లడించారు

నెలకు నాలుగు లక్షల మీటర్ల వస్త్రాన్ని సోవియట్ రష్యాకు ఎగుమతి చేస్తున్నట్టు గతంలో ప్రెంచెడ్ వాయిల్స్‌ను జపానుకు ఎగుమతిచేసినట్టు ఆయన తెలియచేశారు.

రోజుకు 8 నుంచి 10లక్షల మీటర్ల వస్త్రాన్ని ఎత్తిమాసియా దేశాలకు ఎగుమతి చేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నట్టు శ్రీ అశోక్ వెల్లడించారు.

ప్రస్తుతం ఈ సంస్థ సాలుసరి వ్యాపారం మొత్తం ఎనిమిది కోట్ల రూపాయలని 1976-77 సంవత్సరంలో 12 నుంచి 13 కోట్ల వరకు పెరగవచ్చని ఆయన తెలియచేశారు.

కార్టర్ అభ్యర్థిత్వానికి 30 మంది డెమొక్రటిక్ గవర్నర్ల సమర్థన

హెర్షే జులై 7— డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా అమెరికా అధ్యక్షి ఎదానికి పోటీ చేయనున్న జిమ్మీ కార్టర్ విజయానికి తమ మద్దతును ప్రకటిస్తూ డెమొక్రటిక్ గవర్నర్లు నిన్న వాగ్దాన ప్రకటన చేశారు.

తాను విజయాన్ని సాధించినట్లయితే పాలనా వ్యవహారాలలో గవర్నర్ల సలహాలకు తగు స్థానాన్ని కల్పించగలనని జిమ్మీ కార్టర్ వాగ్దానం చేశారు.

జిమ్మీకార్టర్ ఏర్పాటుచేసిన విందుకు హాజరైన 30 మంది డెమొక్రటిక్ గవర్నర్లు ఏకగ్రీవంగా ఈ వాగ్దాన ప్రకటన చేశారు

1945 తరువాత హాజీ గవర్నరు ఎవరూ అధ్యక్షి ఎదానికి ఎన్నిక కాలేదని. తాను ఎన్నికయ్యేసమయంలో పాలనా నిర్వహణలో గవర్నర్ల సలహాలకు తగు విలువను, స్థానాన్ని ఇవ్వగలనని ఆయన అన్నారు. గవర్నర్లకు స్థానిక సమస్యలు, పర్యటనలపై దృష్టి అవగాహనవుంటుందనుక వారి సలహాలకు అవకాశం కల్పించినప్పుడే ప్రభుత్వం విజయమైన ప్రజాస్వామిక్య ప్రభుత్వం కాగలదని ఆయన అన్నారు

పుదాను రిఫైనరీలో పెట్రోల్ బుడ్డి చేసే శక్తి కడచిన ఎన్నిండు మాసాలలో 27 లక్షల టన్నులకు పెరిగింది

వంద రూపాయలకు హార్మోనియం

న్యూఢిల్లీ, జులై 6— లేడీస్ హ్యాండ్ బ్యాగ్‌లో కాని, పిల్లల స్కూలు బ్యాగ్‌లో కాని పెట్టుకు వెళ్ళగలిగేంత చిన్నదైన హార్మోనియంను తయారుచేసి చిన్నదైన ఒక మహిళ రూపొందించింది

ఈ హార్మోనియంపై హిందీ కర్ణాటక పాశ్చాత్య లలిత సంగీతం ఆలపించడానికి వలపుతుంది.

చిన్న పిల్లలకోసంప్రత్యేకంగా రూపొందించిన ఈ హార్మోనియం ఖరీదు వంద రూపాయలు మాత్రమే.

ఈ హార్మోనియంలో వుపయోగించిన పరికరాలన్నీ దేశీయమైనవి.

డి. ఎస్. ప్రకాశరెడ్డి తిరిగి ఎన్నిక

కర్నూలు జులై 7 — రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కౌన్సిలుకు ప్రస్తుత సభ్యుడు (డిపెక్యూ) శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి తిరిగి ఎన్నికయ్యారు

శ్రీసూర్యప్రకాశరెడ్డి తన సమీప ప్రత్యర్థి ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ ఎ. నారాయణరావును రెండు వేల పైచిలుకు ఓట్లతో ఓడించారు

ఇజ్రాయెల్ చర్యపై చర్చకు భద్రతాసంఘం సమావేశం

—ఆఫ్రికన్ రాజ్యాల సంస్థ విజ్ఞప్తి

న్యూయార్క్ జులై 7— పాలస్తీనా గెరిల్లాల ఏర్పాటులోని వ్యక్తులను విడదీయడానికై ఉగాండాపై ఇజ్రాయెల్ బుద్ధిపూర్వకంగా జరిపిన దురాక్రమణ సమస్యపై చర్చ నిమిత్తం భద్రతా సంఘం సమావేశం జరపాలని ఆఫ్రికన్ రాజ్యాలు కొన్ని విజ్ఞప్తి చేశాయి.

ఆఫ్రికా సంస్థకు సంస్థ సూచనపై ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తిని భద్రతాసంఘం అధ్యక్షుడికి సమర్పించడం జరిగింది

ఈనెలలో భద్రతాసంఘం అధ్యక్షుడైన మారిషస్ యూ ఎతనిధి మాస్కోలో ప్రసంగిస్తూ ఈ సభ్యుడు చర్చకు భద్రతా సంఘం గురువారంనాడు సమావేశకావచ్చునని అన్నారు

కీన్యాపై అమిన్ ఆరోపణ

ఎన్‌టెబ్బె జులై 7 — ఇజ్రాయెలీ కమెండోలు ఎంటెబ్బే విమానాశ్రయంపై జరిపిన దాడిలో కీన్యా ప్రభుత్వానికి లాలూచీ వున్నదని ఉగాండా అధ్యక్షుడు ఇదీ అమిన్ విన్న ఆరోపించారు. అయితే కీన్యాపైదాడి చేసే అభిప్రాయం తనకులేదని అన్నారు

కీన్యా ప్రభుత్వం సరిహద్దులలో పెద్ద ఎంగా సేవలను కిందికిరిస్తున్నా పని కీన్యా సేనలు సరిహద్దులను దాటి ఐదు కిలోమీటర్లవరకు ఉగాండా భూభాగంలోకి చొచ్చుకువచ్చాయని అమిన్ ఆరోపించారు

ఇజ్రాయెలీలు జరిపిన దాడికి ప్రతీకారంగా వారు తమ స్వదేశంలోనే ఇయదనో విలువైన మూల్యాన్ని చెల్లించవలసి వుంటుందని కూడా అమిన్ హెచ్చరించారు

శ్రీలంక ప్రధానమంత్రి పర్యటన

కొలంబో జులై 7— ఎంటెబ్బే విమానాశ్రయంపై ఇజ్రాయెలీ కమెండోలు జరిపిన దాడి ఉగాండా ప్రమేయంతో సాగిన దాడి అని ఆరోపించిన శ్రీలంక ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారునాయకే ఈ ఉదంతాన్ని ఖండించారు. ఇజ్రాయెలీ దుర్మార్గ దురాక్రమణ అని, పాలస్తీనా ప్రజల న్యాయబద్ధమైన కోర్కెలకు తమ ప్రభుత్వం మద్దతు పూర్తిగా లభించగలదని అన్నారు

సేకరణ కన్నా ధాన్యం నిల్వ చేయడంలో ఇబ్బందులు

న్యూఢిల్లీ జులై 6— కేంద్రం నిర్ణయించిన లక్ష్యం మేరకు ఆహార ధాన్యాల సేకరణకన్నా సేకరించిన ధాన్యాలను నిల్వ చేయడం అనేది రాష్ట్రానికి ఇబ్బందిగా ఉన్నదని. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి శ్రీ టి బొక్కారావు నేడు కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్‌కు విన్నవించారు

రాష్ట్రంలో 1975-76 సంవత్సరానికి 10 లక్షల టన్నుల బియ్యం సేకరణ లక్ష్యంగా కేంద్రం నిర్ణయించింది సేకరణ సంవత్సరం ముగిసే నాటికి 12 70 లక్షల టన్నుల మేరకు రాష్ట్రం సేకరించింది వచ్చే నెలలో అది 13 లక్షల టన్నులకు మించుతుంది

కేంద్రానికి తమ వంటి ఎనిమిదిన్నర లక్షల టన్నులలో రెండు లక్షల టన్నుల మేరకు మాత్రమే ప్రభుత్వ ధాన్య వ్యాపార సంస్థ తరలించింది. మిగిలిన గోదాంలలో బస్తాలు వివిధ ప్రదేశాలలో అవసరమైన ప్రాంగణాలలో వున్నదని శ్రీ బొక్కారావు అన్నారు

గత కొద్ది సంవత్సరాలుగా పరిస్థితి పోయినట్టు తెలుపుతూ ఎక్కువ పనం జరుగుతున్నదని శ్రీ బొక్కారావు తెలియజేశారు. ఆ తెలుపు పరిణామం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంది కృషిచేస్తున్నదని కాని ఆర్థిక యిబ్బందులవల్ల విస్తృత ప్రాంతాలలో మందుపెట్టి కొర్యక్రమం చేపట్టగల స్థితిలో ప్రభుత్వంలేదని ఆయన చెప్పారు ఇందుకు కేంద్రం సహాయం చేయాలని కోరినట్టు ఆ విషయం అర్థంతి నానుబాతిగా ఎరికిస్తానని శ్రీ జగ్‌జీవన్‌రామ్ వాగ్దానం చేసినట్టు శ్రీ బొక్కారావు తెలియజేశారు.

సన్నకారు రైతులకు స్వల్ప కాల ఋణాక్రింద వంటి పెట్టడానికి కేంద్రం రాష్ట్రానికి ఎనిమిది కోట్ల రూపాయలను మాత్రమే యిచ్చిందని శ్రీ రావు చెప్పారు. ఇందులో కే 41 కోట్ల రూపాయలు యిప్పటికే ఎంటిపెట్టామని. మిగిలినవి నిర్దేశాల సేకరణకు వినియోగిస్తామని ఆయన తెలియజేశారు కనీసధరనిర్ణయానుసరించి సేకరణ పనిచేయడానికి కూడా కేంద్రం సహాయం చారాలని ఎన్నకాలు రైతులు అపసరాలు తీర్చడానికి పరి 12కోట్ల రూపాయలు కేంద్రం కనీసం యివ్వాలని ఆయన కోరారు

ఇద్దరు వ్యోమగాములతో 'సోయుజ్-21' ప్రయోగం

మాస్కో జులై 6— ఇద్దరు యాత్రికులతో సోవియట్ యూనియన్ నేడు ఒక రోదసీ నౌకను అంతరిక్షంలోకి ప్రయోగించింది.

గత నెల 22 న ప్రయోగించిన "సాల్యూట్-5"లోకి వారు ఎక్కేస్తారని భావించడం జరిగింది

